డిసెంబర్ నాటికి ఇంటింటికీ శుద్ధమైన నీరు

- డోన్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం
- ఆర్థిక మంత్రి బుగ్గన

బేతంచెర్ల: రూ. 350 కోట్లతో చేపట్టిన గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా డిసెంబర్ నాటికి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ శుద్ధమైన తాగునీరు అందిస్తామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని హెచ్. కొట్టాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఆర్‌బీకే ను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీటీసీ రత్నమ్మతో కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ..నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాని చెప్పారు. రూ.750 కోట్లతో నియోజకవర్గంలోనే ప్రారంభమై, ముగిసే ఏకైక జాతీయ రహదారిని డోన్‌కు తెచ్చామని వివరించారు.

మోసపూరిత మాటలను నమ్మొద్దు..

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని టీడీపీ నాయకులు సెంటున్నర స్థలం ఇస్తామని ప్రచారం చేస్తున్నారని, 12వేల రేషన్ కార్డుదారులకు 12 వేల ప్లాట్లు ఇవ్వాలంటే 300 ఎకరాలు అవసరం అవుతుందని, ఒక్క బేతంచెర్లకే ఎకరాకు రూ.2 కోట్ల చొప్పున 300 ఎకరాలకు రూ.600 కోట్లు వ్యయం చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు. టీడీపీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని ప్రజలను కోరారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల మాట్లాడుతూ.. మంత్రి బుగ్గన తన నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. 36 చెర్వులను నీటితో నింపడం చిన్న విషయం కాదని, మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధి ప్రవాహంలో ప్రతి పక్ష పార్టీ అభ్యర్థి ఎవరైనా కొట్టుకుపోక తప్పదని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన యండూరి రామ్మూర్తికి రూ.2.20లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి అందజేశారు. ఆర్డీఓ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగవెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, మధు, ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా, ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి, నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, బుగ్గన కుమార్‌రెడ్డి, మునేశ్వర్‌రెడ్డి, రామ మహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, దివాకర్, రవి, వెంకటేశ్వర్లు, శేఖరయ్య, హరి, నిరంజన్, కిరణ్, శేఖర్, సలీమ్, కాజా, పిట్టల జాకీర్, ఎద్దులన్న, రాజు పాల్గొన్నారు.


హెచ్.కొట్టాలలో మట్లాడుతున్న మంత్రి బుగ్గన, చిత్రంలో ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

దరఖాస్తుల ఆహ్వానం

డోన్ టౌన్ : స్థానిక ప్రభుత్వ ఐటీఐలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లో మూడు నెలల స్వల్ప కాలిక వ్యవధి కోర్సులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రసాద్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎన్‌సీ పోగ్రామర్, డేటా ఎంట్రీ ఆపరేటర్(కంప్యూటర్ ఆపరేటర్), ఎలక్ట్రీషియన్ డొమెస్టిక్ సోల్యూషన్స్ అనేటెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. పది పాస్ లేదా అపైన చదువుకొని 18-35 ఏళ్ల వయస్సు ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వం నుంచి ధ్రువ పత్రంతో పాటు ఉద్యోగవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ గోఫినాథ్ సెల్ 9542643747 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

బీటీ రోడ్డు నిర్మాణం తనిఖీ


క్రిష్ణగిరి, జ్వాలాపురం రోడ్డును తనిఖీ చేస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

బనగానపల్లె : మండలంలోని క్రిష్ణగిరి, జ్వాలాపురం బీటీ రోడ్డును సోమవారం వైఎస్సార్ కడప జిల్లా క్వాలిటీ కంట్రోల్ ఈఈ నాగేశ్వర్ రెడ్డి, డీఈఈ మోహన్‌రావు, ఏఈ ప్రభుదాసు తనిఖీ చేశారు. 3.5 కి.మీ. మేర రోడ్డును రూ.కోటితో నిర్మించారు. రోడ్డు నాణ్యత ప్రమాణాలపై క్వాలిటికంట్రోల్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట స్థానిక డీఈఈ నాగశ్రీనివాసులు,ఏఈ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ఘనంగా శివపార్వతులకు పల్లకీ సేవ


శ్రీ ఉమామహేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకీ సేవా సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోటబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం అర్చన తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ఊరేగించారు.

జయప్రదం చేయండి

డోన్ టౌన్ : కర్నూలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరుగనున్న రైతు గర్జన ర్యాలీలో ప్రజలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మద్దిలేటి స్వామి కోరారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి జనార్ధన్, నాయకులు గోపీనాథరావు, శేఖర్‌యాదవ్ ఉన్నారు.

8న విద్యుత్ అదాలత్

బనగానపల్లె రూరల్ : డోన్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె విద్యుత్ శాఖ డీఈఈ మద్దిలేటి సోమవారం తెలిపారు. విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో వినియోగదారులు పాల్గొని విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బేతంచెర్ల: ఈనెల 8వ తేదీన డోన్‌లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఏడీ మధుసూదన్‌రెడ్డి, ఏఈలు శ్రీనివాసులు, మహబూబ్‌వలి తెలిపారు. బేతంచెర్ల మండల విద్యుత్ వినియోగదారులు డోన్ డీఈ కార్యాలయంలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే అదాలత్‌లో విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇందుకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు హాజరవుతారని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాల్మీకి భవనం మంజూరు చేయాలి

డోన్ టౌన్ : నియోజకవర్గ కేంద్రంలో వాల్మీకి భవన్ మంజూరు చేసేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కృషి చేయాలని వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు బోయ ఈశ్వర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. పట్టణ పోలీసు స్టేషన్ ఎదుటనున్న అంబేడ్కర్ విగ్రహం ఆవరణలో సోమవారం సంఘం నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి బుగ్గన అత్యధిక జనాభా కల్గిన వాల్మీకులకు వివాహాది శుభకార్యాలు జరుపుకునేందుకు సౌకర్యాలు లేవని, వాల్మీకి భవన్ మంజూరు చేయాలని కోరారు. మునిమడుగు భాస్కర్‌నాయుడు,కొచ్చెర్వు బాలపెద్దయ్యానాయుడు, పిక్కిలి రామాంజనేయులునాయుడు, బలరాముడు, బోయ వీరేష్ ఉన్నారు.

లారీ అపహరణ కేసులో ముగ్గురి అరెస్టు

బేతంచెర్ల: లారీ చోరీ కేసులో ముగ్గురు నిందితులను పాణ్యం మండలంలోని తమరాజుపల్లె ఘాట్ వద్ద సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. వివరాలు.. బేతంచెర్ల పట్టణంలోని తెల్ల మేకల మద్దిలేటికి చెందిన లారీని శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు.కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన పెరుమాళ్ల పుల్లయ్య, పెరుమాళ్ల సురేష్, వడ్డె వెంకటసుబ్బయ్య అనే వ్యక్తులు పాణ్యం మండలం అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకోవడంతో నిందితులను అరెస్టు చేసి డోన్ కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్‌కు పంపిందని ఎస్‌ఐ వివరించారు.

చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు


అల్ట్రాటెక్ లేబర్ కాలనీలో మహిళకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొలిమిగుండ్ల: నిరుపేద,మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. తుమ్మలపెంట గ్రామ సచివాలయ పరిధిలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలోని ఈసీసీ,లేబర్ కాలనీల్లో సోమవారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. నాలుగున్నరేళ్లలో ప్రతి ఇంటికీ అర్హత ఆధారంగా పథకాలు వర్తించడంతో లక్షల్లో లబ్ధి చేకూరిందని, ఆయా కుటుంబాలు ఆర్థికంగా మెరుగైన స్థితికి చేరుకున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పింఛన్లతో పాటు ఇళ్ల స్థలాలు, మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతు సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం నుంచి దాదాపు 20 ఏళ్ల నుంచి జార్ఖండ్,బిహార్,మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనోపాధి కోసం ఇక్కడే ఉండిపోయారన్నారు. 147 కుటుంబాల మేర ఉంటున్నారని గత పాలకులు వీరి సంక్షేమం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలకు రేషన్,ఆధార్‌కార్డులతో పాటు ఇళ్ల స్థలాలు,సంక్షేమ పథకాలు అన్నీ అర్హత ఆధారంగా అందిస్తున్నామన్నారు. ఉప సర్పంచ్ తోట శివశంకర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి, బాలదస్తగిరిరెడ్డి, వెంకటసుబ్బయ్య, యాతం పెద్దిరెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసులు, బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై తప్పుడు సమాచారం


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండలంలోని బెలుం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 49లోని ఇంటి స్థలాలకు సంబంధించి కొందరు తప్పుడు సమాచారం ఇచ్చారని ఎస్సీ కాలనీకి చెందిన శేఖర్, చెన్నయ్య,పుల్లయ్య, ఓబులేసు తదితరులు పేర్కొన్నారు. ఈ విషయంపై సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆస్థలంలో ఎస్సీలకే కాకుండా బీసీ,ఓసీలకు స్థలాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే కొందరు అందులో రేకుల షెడ్లు, ఇళ్ల నిర్మాణంతో పాటు నాపరాళ్ల డిపోలు ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ఎస్సీలకు మాత్రమే స్థలాలు ఉన్నాయని మిగిలిన వర్గాలకు లేవని తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.

ఆశ్రమానికి వృద్ధురాలు


పెద్దులమ్మను తరలిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : మండలంలోని మిద్దెపల్లె గ్రామానికి చెందిన నిర్భాగ్యురాలైన పెద్దులమ్మను డోన్ స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సోమవారం కడప జిల్లా యర్రగుంట్ల గ్రామంలోనున్న శ్రీఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో చేర్పించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు సీసీం గుంతల మధు సోమవారం తెలిపారు. ఆమె మతస్థిమితం సరిగా లేక దుర్భర జీవితం గడుపుతున్న విషయాన్ని గ్రామస్తులు సమితి దృష్టికి తీసుకురాగా వారు ఆశ్రమంలో చేర్పించారన్నారు. అలాగే పావగడ ప్రాంతానికి చెందిన రవికుమార్ అనే మరో నిరాశ్రయుడిని కూడా ఆశ్రమంలో చేర్పించినట్లు చెప్పారు.


బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని సంజీవనగర్‌లో రాకేష్ (23) అనే బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి సోమవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. సంజీవనగర్‌లో నివాసముంటున్న శ్రీదేవి, రమేష్‌లకు రాకేష్ ఒకే కుమారుడు. రాకేష్ పట్టణ శివారులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కొన్ని పరీక్షల్లో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు పోలీసులకు సమాచారమివ్వగా వారు వచ్చి మృతదేహాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ వివరించారు.

ముగిసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కొలిమిగుండ్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు మండలంలో సోమవారం ముగిశాయని ఎంపీడీఓ ప్రసాద్ రెడ్డి తెలిపారు. చివరి రోజు అంకిరెడ్డిపల్లె సచివాలయం పరిధిలో వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చిందన్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన నలుగురు స్పెషలిస్టు వైద్యులతో పాటు ఇద్దరు పీహెచ్‌సీ డాక్టర్లు పాల్గొని సాధారణ జబ్బులతో పాటు బీపీ,షుగర్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశామని చెప్పారు. క్యాంపులను విజయవంతం చేసిన వైద్యులు,సిబ్బంది,సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు,గ్రామ నాయకులతో పాటు సచివాలయ సిబ్బంది,వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించండి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శామూన్

నంద్యాల: ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పారదర్శకమైన జాబితా రూపకల్పనకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటనరీ హాల్‌లో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఈఆర్వో, ఏఈఆర్వోలు, అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులకు తావివ్వరాదని సూచించారు. పాణ్యం నియోజకవర్గం నుంచే ఎన్నికల ప్రక్రియ నిర్వహణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందని, ఈ మేరకు సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించాలని చెప్పారు. ఒకే ఇంట్లో పది ఓట్లకు మించి ఓటర్లు ఉంటే మరోసారి రీ వెరిఫికేషన్ చేయాలని సూచించా రు. జంక్ క్యారెక్టర్స్ ఉన్న లోపాలు, చిరునామాలో మార్పులు, ఫొటో మిస్ మ్యాచింగ్ తదితర లోపా లు లేకుండా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం చేయాలని కోరారు. ఒక పోలింగ్ స్టేషన్‌లో 2 శాతం ఓట్ల తొలగింపులు, 4 శాతం ఓట్ల చేర్పులు ఉంటే ఈఆర్‌ఓలు నిశితంగా పరిశీలించి ఇందుకు సంబంధించిన కారణాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్‌ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

రెఫెర్ కేసులను పరిష్కరించండి

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో గుర్తించి రెఫర్ చేసిన పేషెంట్లను సంబంధిత ఆస్పత్రులకు తరలించి జీరో స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వైఏపీ నీడ్స్ జగన్ అంశాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నుంచి జిల్లా కలెక్టర్, జేసీ రాహుల్ కుమార్ రెడ్డి, వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని వలంటీర్ల ద్వారా డౌన్‌లోడ్‌కు చర్య లు తీసుకోవాలన్నారు. అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శారదాబాయి, డీసీహెచ్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జప్రుల్ల, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వరప్రసాద్, డీఎల్‌డీఓ జనార్దన్ పాల్గొన్నారు.

దృఢ సంకల్పానికి నిలువుటద్దం జగనన్న

- ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి నివాళి
- కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

డోన్: తనను అక్రమ కేసులతో వేధిస్తున్నా..తనను నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలని ప్రజా సంకల్ప యాత్ర పేరుతో సమస్యలతో సతమతమవుతున్న ప్రజలను అక్కున చేర్చుకొని తానున్నానంటూ భరోసానిచ్చి పోరాటంలో విజయం సాధించిన తీరు జగనన్న దృఢ సంకల్పానికి నిలువటద్దమని వక్తలు పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రకు నేటితో ఆరేళ్లు పూర్తయ్యిందని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో పాదయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోట్లవారి పల్లెలో..

బేతంచెర్ల రోడ్డులోని కోట్లవారిపల్లె గ్రామంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనాయునిపల్లె శీలం భాస్కర్‌నాయుడు, దినేష్‌గౌడ్, సతీష్, చెన్నయ్య, తాడూరు ఎర్రిస్వామి, సోంపురం వేమారెడ్డి, డీలర్ క్రిష్ణ, భాస్కర్, మాబు, రంగస్వామి, అశోక్, ప్రకాష్, సతీష్, మహేంద్రనాయుడు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

కంబాలపాడు సర్కిల్‌లో..

మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో కంబాలపాడు సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు వెంకట్రాముడు, కటిక వేణు, ఎస్సీ మానిటరింగ్ అధ్యక్షులు రాజ్‌కుమార్, షాధిఖానా కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫీ, నాయకులు లక్ష్మిరెడ్డి, మల్లికార్జునగౌడ్, సుంకన్న పాల్గొన్నారు.


కోట్లవారిపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


కంబాలపాడు సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై సోమవారం ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన బోధనం బాలనాగన్నకు గతంలో ప్రభుత్వం 149/1 సర్వే నంబర్‌లో 4 ఎకరాల బంజరు భూమిని కేటాయించింది. ఇదే గ్రామానికి చెందిన జగదీశ్వరరెడ్డి అనే వ్యక్తి పొలాన్ని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నాడు. తన పొలాన్ని ఎలా స్వాధీనం చేసుకుంటారని బాధితుడు నిలదీయగా అతనిపై దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించాడు. ఈ మేరకు బాలనాగన్న కర్నూలు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు జగదీశ్వరరెడ్డి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

విజ్ఞప్తులకు పరిష్కారం చూపండి

నంద్యాల: స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జేసీతో పాటు డీఆర్‌ఓ పుల్లయ్య ఇతర జిల్లా లధికారులు జిల్లాలోని వివిధ నలమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 193 దరఖాస్తులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు.


వినతులను స్వీకరిస్తున్న డీఆర్‌ఓ పుల్లయ్య

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూపు ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన రంగనాయకులు సహకారంతో వృద్ధులకు దుప్పట్లు,వాటర్ బాటిళ్ల,ఆరటిపండ్లు సోమవారం పంపిణీ చేశారు. ఇందుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక అగ్నిమాపకశాఖ అధికారి నరసింహులు మాట్లాడుతూ వృద్ధులకు సాయం చేయడం అభినందనీయమన్నారు.

కాపు భవన్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన

డోన్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం డోన్‌లో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు రూరల్ పోలీసుస్టేషన్ వద్దనున్న గాయత్రి పీఠం వద్దకు చేరుకొని అక్కడి నుంచి కాపు, బలిజ, ఒంటరి సంఘీయులతో దొరపల్లె లేఅవుట్ వద్దకు బైక్ ర్యాలీగా వెళ్తారని సంఘం నేతలు ఓ ప్రకటనలో తెలిపారు. అక్కడ రూ.3కోట్లతో నిర్మిస్తున్న కాపు భవన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని బలిజ సంఘీయులు తరలిరావాలని కోరారు.

నేడు మండల మీట్

ప్యాపిలి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గోకులలక్ష్మి అధ్యక్షతన మంగళవారం ఉదయం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్పందన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

బొమ్మలసత్రం: స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారిస్తామని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాలలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా 103 వినతులు అందాయి. ఆయన మాట్లాడుతూ..చట్టపరిధిలో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే స్పందనకు రాలేని ఫిర్యాదుదారులు సెల్ 9154987020 నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు కాపీని పంపాల్సిందిగా కోరారు. అలాగే శాంతిభద్రల విషయాల కోసం ఈ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చ న్నారు. అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, ఎస్‌బీ డీఎస్పీ సంతోష్, సీఐలు సూర్యమౌళి, దస్తగిరిబాబు ఉన్నారు.


స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

యువకుడిపై కత్తితో దాడి

చాగలమర్రి: మండలంలోని చిన్న వంగలి గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్న చిన్న పాటి ఘర్షణ యువకుడిపై కత్తితో దాడి చేసే వరకు దారి తీసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చిన్న వంగలి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం సెలవు కావడంతో గ్రామానికి చెందిన యువకులు, విద్యార్థులు క్రికెట్ ఆడుకుంటుండగా, మైదానం గేటు తెరవమని అక్కడే ఉన్న కొందరిని నిందితుడు షేక్.మహబూబ్‌బాషా సూచించగా ఓ యువకుడు కొంత ఆలస్యం చేయడంతో చితకబాదాడు. దీంతో అక్కడే ఉన్న కర్నాటి వెంకటేశ్వరరెడ్డి వారించగా, మహబూబ్‌బాషా కోపోద్రిక్తుడై అతనితో ఘర్షణకు దిగాడు. అంతటి ఆగక సోమవారం ఉదయం వేంకటేశ్వరరెడ్డి పశువుల పాకలో బర్రెలకు మేత వేస్తుండగా మహబూబ్‌బాషా అక్కడికి వెళ్లి కత్తితో దాడి చేశాడు. గాయపడిన ఆయనను స్థానిక కేరళ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేశామని, ప్రస్తుతం పరారీలో ఉన్నాడని ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతునాయక్ తెలిపారు.

రౌడీ షీటర్ల బైండోవర్

శిరివెళ్ల: గ్రామాల్లో ప్రశాంత వాతావరణం దెబ్బతినరాదని రౌడీ షీటర్లపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. మండలంలో శిరివెళ్ల, వీరారెడ్డిపల్లె, కామినేనిపల్లె, గుంప్రమాన్‌దిన్నె, రాజనగరం, మోత్కలపల్లె, బోయలకుంట్ల, యర్రగుంట్లలో మూడు రోజుల నుంచి 11 మంది రౌడీషీటర్లు, 11 మంది అనుమానుతులపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. సోమవారం ఎస్‌ఐ సురేష్ మాట్లాడుతూ బైండోవర్ అయిన నాటి నుంచి 6 నెలలవరకు రౌడీషీటర్లు, అనుమానితులు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, దాడులకు పాల్పరాదని హెచ్చరించారు.

ప్రమాదకరంగా..

ప్యాపిలి: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో కొందరు విద్యార్థులు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల్లో కూర్చుని విద్యార్థులు భోజనం చేస్తున్నారు. సోమవారం కొందరు ఏకంగా పాఠశాల కిటికీల్లో కూర్చుని భోజనం చేయడం కనిపించింది. ఏమాత్రం అదుపు తప్పినా ప్రమాదం చోటుచేసుకునే అవకాశముంది.


కిటికీలో కూర్చుని మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులు

ఆకతాయిలకు జైలు శిక్ష

నంద్యాల(వ్యవసాయం): మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ముగ్గురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి జైలు శిక్ష ఖరారు చేసినట్లు సోమవారం కోర్టు, పోలీసు సిబ్బంది తెలిపారు. వివరాలు..విశ్వనగర్‌లో మద్యం సేవించి రోడ్డుపై వెళ్తున్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిపైన పోలీసులు కేసు నమోదు చేసి హాజరు పరచగా అడ్డాకుల వెంకటరమణకు 15రోజులు, ఆవుల జయచంద్రకు ఐదు రోజులు శిక్ష విధించారు. మరో కేసులో.. విశ్వనగర్‌లో దారిలో వెళ్తున్న మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండటంతో స్థానికుల సమాచారం మేరకు షేక్ బషిరుల్లాను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా ఏడు రోజులు శిక్ష విధించారని వివరించారు.

గుండెపోటుతో ఈఓపీఆర్‌డీ మృతి

చాగలమర్రి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న సంగటి సామ్యూల్ సుందర సుదర్శనరావు (56) గుండె పోటుతో ఆదివారం రాత్రి నంద్యాలలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు..ఆదివారం రాత్రి ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో నంద్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని తెలిపారు. సోమవారం ఉదయం మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన వైఎస్సార్ కడప జిల్లా, కాశీనాయన మండలం, నరసాపురం గ్రామానికి తరలించారు. ఎంపీపీ వీరభద్రుడు, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా నరసాపురం గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు.